# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 1. ఏప్రిల్ 2024 8పేజీలు




# చంద్రబాబునాయుడుకు ఘనంగా వీడ్కోలు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు ఆదివారం శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. శ్రీకాళహస్తిలో శనివారం నిర్వహించిన ప్రజాగళం రోడ్ షోకు చంద్రబాబునాయుడు హాజరైన సంగతి తెలిసిందే. ఆ రాత్రి ఆయన శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బస చేశారు. ఉదయం 10.30గంటల సమ యంలో ఆయన ఎమ్మిగనూరు సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సంద ర్భంగా జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి విభూది, కుంకుమను బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్వయంగా నారా చంద్రబాబు నాయుడు నుదుటిపై పెట్టి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

## ప్రసార మాధ్యమాల్లో ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పని సరి

### : కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. జి.లక్ష్మీ శ

విశాలాంధ్ర-తిరుపతి: సాధారణ ఎన్నికలు -2024 సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను (పెయిడ్ న్యూస్) ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలను ప్రసారం చేసేందుకు అనుమతి కోసం నిర్ణీత నమూనాలో మూడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు ఏడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ సదరు ప్రచార అంశాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ఉన్నచో అనుమతి మంజూరు చేస్తుందన్నారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి అనుమతి పొందిన తరువాతనే ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లే లు, మొబైల్ నెట్ వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్ సైట్స్ కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని తెలిపారు. అలాగే సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్ పత్రికలలోను, ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధృవీకరణ పొందాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు టీవి, కేబుల్ టీవి, రేడియో, డిజిటల్ స్క్రీన్స్, వాహనాలలో ప్రచార ప్రకటనలకు ముందస్తుగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి.) టెలికాస్ట్ సర్టిఫికెట్ పొందిన తర్వాతనే ప్రచారం చేపట్టాల్సి వుంటుందని, పోటీలో వున్న అభ్యర్థులు లేదా పార్టీలు తాము ఎందులో ప్రకటనలు ఇవ్వదలచుకున్నారో ఆమేరకు సి.డి.లో వీడియో/ఆడియో రికార్డు చేసుకుని ప్రకటన టైటిల్, ప్రకటన తయారుకు అయిన ఖర్చు, ప్రకటనలు ఇవ్వడానికి అయ్యే ఖర్చు వంటివి సూచిస్తూ ధరఖాస్తును టెలికాస్ట్ సర్టిఫికేట్ కోసం కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కంట్రోల్ రూం నందు రెండు

2లో

## పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు

**విశాలాంధ్ర -చిత్తూరు :** జిల్లాలో వివిధ కోర్టులలో సివిల్ మరియు క్రిమినల్ పెండింగ్ లో ఉన్న అన్ని రకాల కేసులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భిమారావు పేర్కొన్నారు. ఆదివారం చిత్తూరులోని జడ్పీ మీటింగ్ హల్ నందు అడ్మినిస్ట్రేషన్, సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కారం కు సంబందించి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని జ్యూడిషియల్ ఆఫీసర్స్ కు నిర్వహించిన కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల సివిల్ క్రిమినల్ కేసుల ను వేగవంతం గా పరిష్కరించాలని సంబంధిత జ్యూడిషియల్ ఆఫీసర్స్ ను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ఆదేశాల మేరకు జిల్లా జ్యూడిషల్ అధికారులతో సమావేశాన్ని జిల్లా కేంద్రంలో మూడు నెలలకు ఒక్క సారి నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ జిల్లాలో 63 కోర్టులు పనిచేస్తున్నాయని, వీటిలో ఒక ప్రిన్సిపల్ జిల్లా కోర్టు, 14 అదనపు జిల్లాసెషన్స్ జడ్జిల కోర్టులు, 11 సీనియర్ సివిల్ జడ్జిల కోర్టులు, 33 జూనియర్ సివిల్ జడ్జిల కోర్టులు నాలుగు స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులు ఉన్నాయని తెలిపారు.28 ఫిబ్రవరి 2024 నాటికి జిల్లాలో 91,221 వివిధ రకాల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని,

2

### రేపు శ్రీవారి ఆలయంలో

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### ఏప్రిల్ 2వ తేదీ విఐపి బ్రేక్ దర్శనం రద్దు

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :** తిరు మల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఏటా ఉగాదికి ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా ఏప్రిల్ 2వ తేదీన విఐపి బ్రేక్ దర్శనాలను కూడా టీటీడీ రద్దు చేసింది. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.


లోపలి పేజీలలో....

ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి ......8లో

అవినీతి నిరూపించేందుకు ప్రమాణానికి సిద్ధమా..? ......6లో


### శివరాత్రి ముగిసింది

# ఫ్లోరింగ్ కుంగింది

### ఇదీ దేవస్థానం నిర్మాణాల నాణ్యతా తీరు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** ఎన్ని విమర్శలు.. ఆరోపణలు వచ్చినా శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులు ఏ మాత్రం చలించరు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా చేపట్టిన పనులపై ఎన్నో విమర్శలు, ఆరోపణలు వచ్చాయి. అయినా అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదు. అంతేకాకుండా నాణ్యత గురించి కూడా పట్టించు కోలేదు. ఈనెల 16వ తేదీకి బ్రహ్మోత్సవాలు పూర్తయ్యాయి. రూ.34 లక్షలతో నిర్మించిన షెడ్డు నిర్మాణం నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. షెడ్ కు అడుగు భాగంలో వేసిన ఫ్లోరింగ్ పలుచోట్ల కుంగి పోయింది. భక్తులు సేద తీరడానికి షెడ్డు నిర్మాణం జరిగింది. నాణ్యత సక్రమంగా లేదని అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. మాస్టర్ ప్లాన్ అమలు చేయాల్సిన స్థలంలో షెడ్డు నిర్మాణం జరిగింది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తమైనా ఆలయ ఏమాత్రం అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా పనులు చేపట్టారు. చేపట్టిన నిర్మాణాల్లో నాణ్యత కూడా సక్రమంగా లేదనడానికి కుంగిన ఫ్లోరింగే ఉదాహరణ.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి:ఏఐటియూసి

**విశాలాంధ్ర-తిరుపతి:** ఏఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ప్రచార స్టిక్కర్లను బైరాగి పట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్లో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌డి రవి అధ్యక్షులు, కే వై రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారు స్తున్నాయని సంక్షేమ చట్టం నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తూ కార్మిక శాఖను నిర్వీర్యం చేస్తున్నారని భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ వేలాదిగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని సంక్షేమ చట్టం లో గల వివాహ కానుక గర్భవతుల కనుక విద్యా కానుకలు భవన నిర్మాణ కార్మికులకు అందకుండా ఉన్నాయని గుర్తింపు కార్డులు కూడా ఆపివేశారని భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంక్షేమ చట్టం ప్రతిష్టత కోసం ఏ రాజకీయ పార్టీ అయితే మేనిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వివరిస్తూ పరిష్కారానికి పెడుతుందో వారికి భవన నిర్మాణ కార్మికుల మద్దతు ఉంటుందని ఆ రకంగా భవన నిర్మాణ కార్మికులు రానున్న ఎన్నికలలో సిద్ధపడాలని అందుకోసం ప్రచార స్టిక్కర్లను భవన నిర్మాణ కార్మిక సంఘం నగర సమితి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు హరిబాబు శెట్టిపల్లి రవి అల్లా బకస్ తిరుమలయ్య ఓబులేసు బాలాజీ దుర్గారావు భాష మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం నగర నాయకులు పాల్గొన్నారు ల్ణ

## ప్రసార మాధ్యమాల్లో ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పని సరి

(మొదటి పేజీ తరువాయి) మరియు ట్రాన్స్క్రిప్ట్ అటెస్టేషన్ తో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వాటిని జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన ఎం.సి.ఎం.సి. కమిటీ పరిశీలించి టెలికాస్ట్ సర్టిఫికెట్ మంజూరు చేస్తుందని తెలిపారు. టెలికాస్ట్ సర్టిఫికేట్ పొందిన తరువాత మాత్రమే టీవీ/కేబుల్/రేడియో/ప్రచార వాహనాల్లో ప్రకటనలు ఇవ్వాల్సి వుంటుందని, టెలికాస్ట్ సర్టిఫికేట్ లేని ఎన్నికల ప్రకటనలు ఎవ్వరూ ప్రదర్శించరాదన్నారు. అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ ను సంబంధిత ప్రకటనపై తప్పక సూచించాల్సి ఉంటుందన్నారు.. ఈ విషయాన్ని అన్ని ప్రసార మాధ్యమాలు గమనించాలని సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎంసిఎంసి ధ్రువీకరణ లేకుండా ఎవరైనా ప్రకటనలు ఇస్తే ఎన్నికల సంఘం మార్గదర్శకాల నిబంధనల మేరకు సదరు ప్రకటనకు అయ్యే ఖర్చును సంబంధిత అభ్యర్థి ఖాతాలో జమ చేయబడుతుందని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

## పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) వీటిలో 46,938 సివిల్ కేసులు మరియు 44,283 క్రిమినల్ కేసులు. కేసుల పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 91,221 నుండి 90,652 గత జ్యుడీషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ నుండి ప్రస్తుత జ్యుడీషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ వరకు 569 కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. భూములకు సంబంధించి ,క్రిమినల్ కేసులకు సంబంధించి రెవిన్యూ, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని వెంటనే పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. 2019 సంవత్సరం కంటే ముందు పాత కేసులను 29 ఫిబ్రవరి, 2024 నాటికి పెండింగ్ లో ఉన్న పాత కేసుల ను పరిష్కారం కోసం జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశము నిర్వహించాలని,హైకోర్టు సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఎస్పీ సంబందిత అధికారులతో కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశము ఇది వరకే నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కొత్త 15 కోర్టుల బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి గౌ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు, తంబళ్లపల్లెలోని జూనియర్ సివిల్ జడ్జి నివాస గృహాన్ని ఫిబ్రవరి 24 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు.పాకాల లో కోర్టు భవనం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మదనపల్లిలో మొదటి అంతస్తు నిర్మాణం పనులు పూర్తి చేసి ఆర్ బి అధికారుల నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందని,హై కోర్టు నుండి అనుమతులు రాగానే ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందన్నారు.చిత్తూరులో 15 కోర్టుల బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం, లిఫ్ట్ పనులు ల్యాండ్ స్కేపింగ్ పనులు మినహా పూర్తయిందని మిగిలిన పనుల ను రెండు రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు, పలమనేరులో నాలుగు కోర్టు భవన సముదాయం మరియు నాలుగు గృహాల నిర్మాణం. ఏప్రిల్ 2024 చివరి నాటికి పూర్తి అవ్వడం జరిగిందని తెలిపారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ బాగా పనిచేస్తుండడంతో ప్రతిరోజు లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నారని తెలిపారు.తిరుపతి, మదనపల్లి, శ్రీకాళహస్తి, పుత్తూరు,సత్యవేడు,నగరి పలమనేరు,కుప్పం వాల్మీకిపురం, పీలేరు, పుంగనూరు తంబళ్ల పల్లి వంటి వివిధ ప్రాంతాల్లో 13 న్యాయ సేవల కమిటీలు ఉన్నాయని తెలిపారు.జిల్లాలో161 న్యాయ అక్షరాస్యత శిబిరాలు నిర్వహించబడ్డాయని 7 కేసులలో న్యాయ సహాయం అందించడం జరిగిందని తెలిపారు.నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆఫ్ ఇండియా, మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహిస్తున్నామని, చిత్తూరు జిల్లాలో నిర్వహించిన లోక్ అదాలత్ లో సమయంలో ఎక్కువ కేసులు పరిష్కరించడంతో సంతృప్తికరంగా ఉందన్నారు.కోర్టులకు అవసరమైన ఏసీ లు,సి సి కెమెరా లు, కంప్యూటర్ లు అంద జేయడం జరుగుతుందని, బడ్జెట్ అవసరమైన వారు ప్రతి పాదనలు పంపించాలని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎప్పుడైనా సబ్ కోర్టులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు,ఈ సందర్భంగా జిల్లాలో వివిధ కోర్టుల పరిధిలో ఎక్కువ కేసులు పరిష్కారం చేసిన జడ్జిల ను అభినందించారు.ఈ సమావేశం లో అదనపు జిల్లా జడ్జి రమేష్, అదనపు జిల్లా జడ్జి అన్వర్‌బాషా, పాక్స్ కోర్టు అదనపు జిల్లా జడ్జి శాంతి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్, జిల్లా జడ్జిలు ఎస్.శ్రీదేవి, పి. డి. వెన్నెల, .డి.ఉమా దేవి ఎస్. శ్రీనివాస్ మూర్తి, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అదనపు సీనియర్ జూనియర్ జడ్జీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ భరతయ్య వైఎస్ఆర్సీపీలో చేరిక

### సాదరంగా ఆహ్వానించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : యర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లి మాజీ సర్పంచ్ భరతయ్య వైఎస్ఆర్సీపీ కండువా కప్పుకున్నారు.ఆదివారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన భరతయ్య నేడు వైఎస్ఆర్సీపీ సిద్ధాంతాలు మెచ్చి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజా సేవకు ఆకర్షితులయ్యామని ఆయన అన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీ తో గెలుస్తారని, ప్రజలు కూడా తమ విలువైన ఓటు హక్కుతో విజయం చేకూరుస్తారని వెల్లడించారు.

పేదల సంక్షేమం కోసం

## మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలి

### తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర- పాకాల : రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తుడా ఛైర్మన్ , చంద్రగిరి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆదివారం పాకాల మండలంలోని దామలచెరువు , మొగరాల డివిజన్ లలోని వైకాపా నాయకులతో మోహిత్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రతి గడపలో సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా లభించింది. ఇదంతా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో చోటుచేసుకుంది. మరింత మంచి కోసం జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలియజేశారు. వైఎస్ఆర్సీపీ పట్ల ప్రజల్లో అభిమానం ఉందని, సీఎం జగన్ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజల్లో ఆదరణ నెలకొందన్నారు. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకు పాలనను తీసుకొచ్చారని ,అక్క చెల్లెమ్మల నుంచి విద్యార్థుల వరకు మంచి చేశారని తెలియజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి సేవా కార్యక్రమాలతో వారి గుండెల్లో పదిలంగా నిలిచారని కొనియాడారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ప్రజాసేవకు అంకితమవుతానని హామీ ఇచ్చారు. మీ ఇంటి బిడ్డగా భావించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు వివరించాలన్నారు . ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును పోలింగ్ బూత్ కు వచ్చి తప్పక వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పక్షాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలవాలన్నారు. నాయకులకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గతంలో వెనుకబడిన వర్గాలను బెదిరించి నిర్బంధ పోలింగ్ కు పాల్పడిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జయదేవ్ నాయుడు, వైకాపా మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ విక్రమ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, భాస్కర్ నాయుడు, సింగిల్ విండో ఛైర్మెన్ మునీశ్వర్ రెడ్డి , వినాయక ,నరసారెడ్డి తదితరుల తోపాటు అధిక సంఖ్యలోనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎల్సీ భరత్ సమక్షంలో వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - చిత్తూరు : మండల పరిధిలోని బందార్ల పల్లి పంచాయతీ కృష్ణానగర్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సుమారు 25 కుటుంబాలు చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎంఎల్సీ భరత్ ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీ లో చేరారు ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారికి ఎంఎల్సీ భరత్ వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం నూతనంగా పార్టీలో చేరిన రోహిణప్ప, శంకర్, కృష్ణప్ప, హరి, తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నారని అదేవిధంగా సామాన్య ప్రజలకు అందుబాటులో నవరత్నాలు అమలు పరుస్తున్న తీరును చూసి ఆకర్షితులై వైసీపీ లో చేరినట్లు తెలిపారు అదేవిధంగా రానున్న ఎన్నికల్లో పార్టీ కి తమ వంతు సహకారం అందించి ఎంఎల్సీ భరత్ ను ఎంఎల్యే గా గెలిపించుకునేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి , కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, స్థానిక సర్పంచ్ రాజగోపాల్, ఎంపీటీసీ కుందనందన్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, తజమ్ముల్ పాషా, ఏజాజ్, అబ్దుల్లా, మురుగేష్, యశ్వంత్ రెడ్డి, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

రణధీర్ పురంలో

## ఉమ్మడి కూటమికి భారీ షాక్

### టిడిపి, జనసేన నుంచి వైఎస్ఆర్సీపీలోకి వలసలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గం మంగళం పరిధిలోని రణధీరపురం పంచాయతీలో ఉమ్మడి కూటమికి భారీ షాక్ తగిలింది.వైఎస్ఆర్సీపీలోకి వలసలు వెల్లువెత్తాయి.ఆదివారం రణధీరపురం టిడిపి, జనసేన పార్టీలకు చెందిన దాదాపు 60 మంది వైఎస్ఆర్సీపీ లో చేరారు. తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల ఆత్మీయతను కనబరిచారు. మోహిత్ రెడ్డి కూడా వారితో ఆత్మీయంగా మాట్లాడి గౌరవించారు. ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానంటూ భరోసా కల్పించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవ తత్వంకు మేము ఎప్పటికీ దాసోహమని వారు అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీతో విజయం తథ్యమన్నారు. వైఎస్ఆర్సీపీ లో చేరిన వారిలో టీడీపీ బీసీ నాయకులు బెల్లంకొండ అంజి, జనసేన పార్టీ యూత్ శ్రీధర్, శీను, ప్రవీణ్, తేజ, లీల, సుశీలమ్మ, రాజి, జయమ్మ, లోకేష్, సాయి, అమ్ముకుట్టి, రామా, రాజమ్మ, దేవరమ్మ, ఉష, మునెమ్మ, బుజ్జమ్మ, నాగమణి, వీరమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రణధీర పురం పంచాయతీ ఉప సర్పంచ్ మల్లె మొగ్గల ఉమాపతి తదితరులు ఉన్నారు.

## జన సంద్రంగా బోయకొండ

### అమ్మవారికి బంగారు మాంగళ్యం,వెండి మెట్లు బహుకరణ

విశాలాంధ్ర-చిత్తూరు: బోయకొండ గంగమ్మ దేవస్థానములో ఆదివారము దేవస్థాన ఛైర్మన్ నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చినందున వారికి ఇబ్బందులు కలుగకుండా శ్రీ అమ్మవారి దర్శనము సౌకర్యాలు కల్పించారు. మహాలక్ష్మి , సౌజన్య రెడ్డి, హైదరాబాదు వాస్తవ్యులు సుమారు యాభైవేలు విలువ చేసే బంగారు మాంగల్యం, వెండి మెట్లు మరియు హారిక, షరాజన్, హైదరాబాదు వాస్తవ్యులు లక్షరూపాయలు విలువ చేసే నలభై స్టీలు టేబుళ్లు, వంద కుర్చీలు విరాళముగా ఇవ్వడము జరిగింది. వీరికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి కొనసాగుతున్న చేరికలు

విశాలాంధ్ర-తిరుపతి: ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తో పాటు మరో 150మంది జనసేనలో చేరిక జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరణి శ్రీనివాసులు , జనసేన...తెలుగుదేశం... బిజెపి ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి...కామెంట్స్ తిరుపతిలో అభినయ్ అనే వైరస్ విజృంభిస్తోంది... కరోనా కన్నా అభినయ్ అనే వైరస్ చాలా ప్రమాదకరం అభినయ్ అనే వైరస్ ను గాజు గ్లాస్ తో అణచివేస్తాం.రుపతి అభివృద్ధిబాటలో మొదటి స్థానంలో నిలవాలంటే జనసేన అభ్యర్థిగా ఉన్న నన్ను గెలిపించండి.. ఆరణి శ్రీనివాసులు 24గంటలు మీకు అందుబాటులో ఉంటా...ఆరణి శ్రీనివాసులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, జనసేనలో చేరిన నాయకుడు...కామెంట్స్ జనసేన పార్టీలో చేరడంతో నా చిరకాల కోరిక నెరవేరింది పవన్ కళ్యాణ్ అభిమానిగా ఆయన స్థాపించిన పార్టీలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గారిని అఖండమైన మెజార్టీతో గెలిపించడానికి నా వంతు కృషి చేస్తాంఒక మంచి నాయకుడు ఆరణి శ్రీనివాసులు.. తిరుపతిలో ఆయన గెలుపుకు అందరూ కలిసికట్టుగా ముందుకు వస్తున్నారు. ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ పసుపు లేటి హరిప్రసాద్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కామెంట్స్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ జనసేన లో చేరటం సంతోషంగా ఉంది.జనసేన పార్టీ తిరుపతిలో రోజు రోజుకూ మరింత బలపడుతోందన్నారు. తిరుపతి అభివృద్ధి చెందాలంటే అది ఒక ఎన్డియే కోటమితోనే సాధ్యం అన్నారు.

# చేపలకోసం వచ్చి తాపీగా దొంగతనం

**విశాలాంధ్ర –నాయుడుపేట:** చేపల కోసం అత్తారింటికి వచ్చి, అవి దొరక్కపోవడంతో ఒట్టి చేతులతో ఎలా ఇల్లు చేరాలి అని అనుకున్నాడేమో..అదేరోజు అర్ధరాత్రి నాయుడుపేటలో ఓ బంగారు దుకాణం షట్టర్ ను పగలగొట్టి15 గ్రాముల బంగారం ఐదు కేజీల వెండిని దోచుకెళ్లిన ఓ చోరీడి వింత గాథ ఇది. ఈ చోరమహాశయుడు తతంగమంతా. అక్కడే ఉన్న సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. ఈ కేసును అత్యంత తక్కువ సమయంలో చేదించి ముద్దాయిని పట్టుకోవడంలో నాయుడుపేట పోలీసులు అత్యంత ప్రతిభను కనబరిచారు. ఈ వివరాలను ఆదివారం నాయుడుపేట అర్బన్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై గోపినాథ్ తో కలిసి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిరుపతి జిల్లా కృష్ణాపురానికి చెందిన ఈటిపాకం నరేష్ మార్చ్ 17న తన అత్తగారి ఊరైన పెళ్లకూరు మండలం కలవకూరు గ్రామంలో చేపల కోసం వచ్చాడు.. అక్కడ ఆయనకు చేపలు దొరకపోవడంతో.. ఒట్టి చేతులతో ఇంటికి వెళ్లడం ఇష్టం లేక.. ఏదో ఒకటి పట్టుకెళ్లాలని ఉద్దేశంతో..అదేరోజు అర్ధరాత్రి నాయుడుపేటలోని ఓ బంగారు దుకాణంలో షట్టర్ పగలగొట్టి లోపలికి ప్రవేశించి. 15 గ్రాముల బంగారు ఆరు కేజీల వెండిని తాపీగా దొంగతనం చేసి. పట్టుకెళ్లాడు. ఈతతంగమంతా సీసీ కెమెరాలలో రికార్డు అవ్వడంతో,వేట మొదలెట్టిన నాయుడుపేట పోలీసులు తక్కువ వ్యవధిలోనే దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచారు..6 కేజీల వెండిని 15 గ్రాముల బంగారాన్ని మరియు వెయ్యి రూపాయలనగదును స్వాధీనపరచుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలియజేశారు.

## పార్టీ ఆదేశిస్తే పోటీకి సిద్ధం: పార్థసారధి రెడ్డి

**విశాలాంధ్ర - వి.కోట:** కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే పలమనేరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా టి. పార్థసారథి రెడ్డి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అయిన పార్థసారథి రెడ్డి 99 నుండి కాంగ్రెస్ పార్టీలో గ్రామస్థాయి కార్యకర్త నుండి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ 2014 మరియు 2019 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండు పర్యాయాలు పలమనేరు నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో అధికార ప్రతినిధిగా పది సంవత్సరాలు ప్రజా సమస్యల పైన పోరాటం చేశారన్నారు. 2014 మరియు 19 లో ప్రజలను తిరస్కరించిన ప్రజా సమస్యలపై గలాన్ని వినిపిస్తూ నిరంతరం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఈరోజు వరకు పని చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు కూడా పార్టీ ఆదేశిస్తే మరి ఒకసారి పలమనేరు నియోజకవర్గం నుండి అభ్యర్థిగా పోటీ చేయడానికి పార్థసారథి రెడ్డి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి గడ్డుకాలం ఉన్న సమయంలో పార్టీకి పార్టీ విధి విధానాలకు కట్టుబడి ఉన్న పార్థసారది రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు ఆయన అభిమానులు కోరుతున్నారు.

## రంజాన్ మాస ప్రాముఖ్యత

**విశాలాంధ్ర – గూడూరు:** ఆధ్యాత్మికత, మానవసేవే రంజాన్ మాస ప్రాముఖ్యత అని లయన్ షేక్ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఆదివారం గూడూరు పట్టణం దర్గా వీధిలోని రియాజ్ అహ్మద్ నివాసంలో ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సోదరులతో కలిసి చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా రంజాన్ మాసంలో పేదలకు చీరలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇలియాస్ అహ్మద్, దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, దర్గా ముజావర్ మగ్దూం మొహిద్దీన్, షేక్ నూర్ అహ్మద్, షేక్ షానవాజ్, షేక్ చాంద్ భాషా, షేక్ రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం

### - ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**విశాలాంధ్ర - వి.కోట:** మండల పరిధిలో తరలిస్తున్న 576 కర్నాటక మద్యం పాకెట్లతో పాటు మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకున్న స్థానిక అర్బన్ సి. ఐ లింగప్ప ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే సార్వత్రిక, సాధారణ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి. జాషువా, డిఎస్పీ సి, ఉమామహేశ్వరరావు రెడ్డి లు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ మద్యం మరియు లెక్కల్లో తేలని అనుమానాస్పద డబ్బు తరలింపుల పై ఉక్కుపాదం మోపాలని ఇచ్చిన ఆదేశాల మేరకు మండలం పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశామని సిఐ ఎస్. లింగప్ప పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఆదివారం కరిప్పల్లి గ్రామ సమీపంలోని హంద్రీ నీవా కాలువ వైపు నుండి ఇద్దరు వ్యక్తులు టివిఎస్ స్టార్ సిటీ మోటార్ సైకిల్ పై కర్నాటక ప్రాంతం నుండి అక్రమ మద్యంను తీసుకొని వెళ్తున్నారనే సమాచారం రావడంతో సిబ్బంది తో కలసి వెళ్లి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా కర్నాటక బార్డర్ లోని మద్యం దుకాణాల నుండి నుండి కరిప్పల్లి మీదుగా అడ్డ దార్లలో ఏడుచుట్లకోట గ్రామానికి ఒరిజినల్ ఛాయిస్ 90 మి. లి ల 576 టెట్రా పాకెట్లు పాలిథీన్ సంచుల్లో వెళ్తున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్న ఆయన ముదరందొడ్డి పంచాయితీ, ఏడుచుట్లకోట గ్రామానికి చెందిన లేట్ బి. రవి కుమారుడు ఆర్. రాజు(28), దేవరాజు లు కుమారుడు డీ. జగదేవ, ( 25) లపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై టి. జయకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు శివరాజ్, మురళీ, సిబ్బంది ప్రకాష్ లు పాల్గొన్నారు.

## ఏపిఆర్‌జేసి ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు

### ఏప్రిల్ 5 వరకు గడువు పొడిగింపు

**విశాలాంధ్ర–తిరుపతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2024–2025 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించుటకు 05/04/2024 వరకు పొడిగించారు అని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాఎ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియ చేశారు,రాష్ట్ర స్థాయిలో 25 ఏప్రిల్ 2024 న ప్రవేశ పరీక్ష నిర్వాహించబడునని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 5వ తేదీ వరకు గడువు ఉంటుందని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 27న జరుగుతుందని విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రం అధినేత డాక్టర్ ఎన్ . విశ్వ నాథ్ రెడ్డి పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 8688888802/03, 9399976999 నెంబరులకు సంప్రదించ వచ్చునని తెలిపారు.

## తెదేపా తోనే యువతకు ఉపాధి అవకాశాలు

**విశాలాంధ్ర - చిత్తూరు :** రాష్ట్ర భవిష్యత్తు యువతరం తోనే సాధ్యమవుతుందని ఇందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని తెలుగు దేశం పార్టీ తెలుగు యువత అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం పిలుపునిచ్చారు ఆదివారం మండల పరిధిలోని బందార్లపల్లి చెల్లిగానిపల్లి తదితర గ్రామపంచాయతీలో యువత సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడికి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు కార్యక్రమంలో పంచాయతీల వారిగా యువత పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరకు సర్వం సిద్ధం:ఈవో

**విశాలాంధ్ర–చిల్లకూరు:** చిల్లకూరు మండలం తూర్పుకనుపూరు గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఏప్రియల్ నెల రెండవ తేదీ మంగళవారం నుంచి 5వ తేదీ శుక్రవారం వరకూ అంగరంగవైభవంగా జరిగేందుకు సర్వం సిద్ధం చేయడం జరిగిందిఅని ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ ఆదివారం ముత్యాలమ్మ ఆలయ సన్నిదిలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. జాతరకు లక్షలాదిమందిభక్తులు వస్తారని , అందరికీ ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భారీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో చేయడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ బస్సులు నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట ,కోట ,వాకాడు మరియు ముత్తుకూరు లనుండి భక్తులకు అందుబాటులోఉంటాయి అన్నారు. నిరంతరాయంగా విద్యుత్, త్రాగు నీరు ఉండేందుకువీలుగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. 24 గంటల వైద్యసేవలు ఉంటాయన్నారు. విద్యుత్ అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయఏర్పాట్లు విద్యుత్శాఖ అధికారులు సిద్ధంచేసారని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ డిఎస్పీ సూర్య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐ అంజిరెడ్డి ల సహకారంతో భారీ బందోబస్తుఏర్పాటు చేసారు. అగ్ని మాపక యంత్రాంగం ఏర్పాటుచేశారు. జాతర నాలుగు రోజులలో మద్యం జాడ లేకుండా అన్ని చర్యలు సంబంధించిన శాఖ వారు చేస్తారని చెప్పారు. ఆర్డీవో కిరణ్ కుమార్ మద్దతుతో స్థానిక తాహశీల్దారు(శ్రీనివాసులు, యంపిడివో బాసుమూర్తి రావుల సహకారంతో భక్తులకు ముత్యాలమ్మ మరియు పోలేరమ్మ ల దర్శనానికి పటిష్టమైన క్యూలైన్లు ఉన్నాయన్నారు. కంపెనీ యాజమాన్యాల సహకారంతో మజ్జిగ మరియు మంచినీటి ప్యాకెట్లు నిరంతరాయంగా భక్తులకు పంపిణీ చేస్తామనిచెప్పారు. ట్రస్టు బోర్డు ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సభ్యులు సహకారం , ప్రజల , భక్తుల,ప్రజాప్రతినిధుల మద్దతు ఎల్లవేళలా జాతరకు ఉంటుంది అని , దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల సూచనలు మరియు పర్యవేక్షణలో ముత్యాలమ్మ జాతరను విజయవంతం చేస్తామన్నారు. ఆలయ అర్చకులు ఛాకిరి రమణయ్య, శివప్రసాద్ సమావేశంలోపాల్గొన్నారు.

## చిరస్మరణీయులు సముద్రాల లక్ష్మణయ్య:భూమన

**విశాలాంధ్ర–తిరుపతి:** మహా మహోపాధ్యాయ సముద్రాల లక్ష్మణయ్య చిరస్మరణీయులని టీటీడీ ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. డాక్టర్ సముద్రాల లక్ష్మణయ్య ప్రథమ వర్ధంతి నేపథ్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక యశోద నగర్, వేమన విజ్ఞాన కేంద్రంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సముద్రాల లక్ష్మణయ్య స్మారక సంచికను భూమన కరుణాకర రెడ్డి ఆవిష్కరించారు. సభనుద్దేశించి భూమన ప్రసంగించారు. ఆయనతో తనకు వ్యక్తిగత పరిచయం ఏర్పడినప్పటి నుంచి ఆయన పట్ల తనకు గురు భావం కలిగిందని, ఆయన పాండిత్యం పట్ల ఎక్కువగా ఆకర్షితుడయ్యానని తెలిపారు. సముద్రాల సంచికను చదివానని, అందులోని చాయా చిత్రంలో నలుగురు కార్యదర్శులు వెనుక భాగాన వుండడం గమనించి, ఆయనకు ఇదే సరైన గౌరవం అని సంతృప్తి చెందానని చెప్పారు. కడసారి చూపునకు నోచుకోనందుకు తనకు వ్యక్తి గతంగా బాధగా ఉందన్నారు. తాను టీటీడీ చైర్మన్ అయ్యాక ... సముద్రాల లక్ష్మణయ్య ను ఉపయోగించుకుంటూ తగిన గౌరవ స్థానం కల్పించాలని భావించేవాడినని, అయితే, దురదృష్టవశాత్తు తనకు ఆ అవకాశం దక్కలేదని భూమన పేర్కొన్నారు.

## టీడీపీలో చేరిన యువత

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరులోని 5వ వార్డుకు చెందిన వైసీపీ ముస్లిం యువత ఆదివారం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ ల్ కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. 4వ సచివాలయం కన్వీనర్, ఈద్గా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు షబ్బీర్ ఆధ్వర్యంలో ముస్లిం యువతకు ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కరోనా వారియర్స్ టీడీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో సమిష్టి కృషితో విజయం సాధిస్తామన్నారు.

## విద్యతోపాటు నైతిక విలువలకు ప్రాధాన్యత

### ప్రాస్పరో స్కూల్ డైరెక్టర్

**విశాలాంధ్ర - గూడూరు :** విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు ప్రాస్పరో స్కూల్ డైరెక్టర్ దశరథ రామిరెడ్డి అన్నారు. శనివారం రాత్రి స్కూల్ 29వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చే ఏర్పాటు చేసిన సాం స్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం విద్య, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఆ స్కూల్ లో చదివి డాక్టర్గా సేవలందిస్తున్న సాయి శరత్ రెడ్డి, ప్రియాంక రెడ్డిలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామిరెడ్డి మాటా డుతూ విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందిం చడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, విద్యార్థులందరూ చక్కగా చదివి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో లక్ష్మి,ప్రిన్సిపల్ ఆంటోని,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో వైసీపీ కంచుకోటకు బీటలు

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న 100 మంది వైకాపా నాయకులు

**విశాలాంధ్ర – చంద్రగిరి:** చంద్రగిరిలో వైసీపీ కంచుకోటకు బీటలు వాలాయి. అగరాల, ఐతేపల్లి, పులిత్తివారిపల్లి, ఎజీ పల్లెలకు సుమారు 100 మంది నేతలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఆదివారం చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆగరాలలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్, బిజెపి ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తం నాయుడులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ యువత అధ్యక్షుడు అల్తాఫ్ ఆధ్వర్యంలో యువత అతిథులను భారీ గజమాజలతో సత్కరించారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ గతంలో పార్టీలకు అతీతంగా అగరాల వైసీపీ నాయకుల స్థల వివాదంలో తెలుగుదేశం పార్టీ సహాయం చేసిన అంశాన్ని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ లు దగ్గర డబ్బులు వసూళ్లు చేసిన ఘనత కూడా ఆయనకే చెల్లిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క అవినీతికి పాల్పడినా టవర్ క్లాక్ దగ్గర ప్రశ్నించవచ్చన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటున్న ఎవ్వరిని మరచిపోనని వెల్లడించారు. గత వారం నుంచి ఎమ్మెల్యే కుల, మత వర్గాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఆయన ట్రాప్ లో పడ్డొదని హితవు పలికారు. అగరాల పంచాయతీకి చెందిన ఏ. మణికంఠ, ప్రేమ్ కుమార్, జస్వంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమేష్, యశ్వంత్ రెడ్డి, రవి, రవిచంద్ర రెడ్డి, నాగభూషణం, సుబ్బు, కిరణ్ కుమార్, ఇర్ఫాన్, బాలు, అబ్దుల్, ఇమ్రాన్, సురేష్, బాలాజీ, మస్తాన్, గణేష్, రాజేష్, కార్తీక్, రాజు, చంగల్ రాయులు, ఎర్రయ్య, చాంద్ బాషా, సైపుల్ల, భవి, మంజు, లక్ష్మి, అమ్ములు అలాగే ఐతేపల్లి పంచాయతీకి చెందిన డి.గిరి, ప్రసాద్, రంజిత్, గణేష్, వంశీ, మోహన్, సూరి, సన్నీ, జగదీష్, రాజేష్, పురంధర్ యాదవ్ అలాగే ఎ.జీ. పల్లి పంచాయతీకి చెందిన శివ ముని కృష్ణ, మునిరత్నం, ధనంజయులు, వెంకటముని, సుబ్రమణ్యం అలాగే పులిత్తివారి పల్లి పంచాయతీ కి చెందిన సురేష్, రాజేష్, గోపి, జగదీష్, లోకేష్, ఉదయ్ శంకర్, శీను, సుబ్బు, శశి, ముత్తు, కోటి, అరవింద్, మోహన్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**విశాలాంధ్ర– ఓజిలి:** సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ శ్రీ పాల్గొని ప్రజలను కోరారు. ఆదివారం చిల్లమానుచేను గ్రామపంచాయతీ పరిధిలో ఎల్లం రాజు మధు రాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగినది. సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ మన సూళ్లూరుపేట నియోజకవర్గం బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి విజయశ్రీని సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించుకుని చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రం తో పాటు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. గతంలో వైసీపీకి పొరపాటున ఓటు వేసి గెలిపించడం వలన ఎంతో నష్టపోయామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు. టిడిపి నాయకులు ఎద్దుల ధనంజయ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పలువురు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

**విశాలాంధ్ర– సత్యవేడు:** సత్యవేడు వైఎస్ఆర్పిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా ఆదివారం వైఎస్ఆర్పిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యవేడు మండలంలోని పలు పంచాయతీలలో వైకాపా నాయకులు,కార్యకర్తలతో కలిసి అభ్యర్థి నూక తోటి రాజేష్ విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ నేపథ్యంలో శ్రీసిటీ పరిధిలోని ఆరూరు,రామచంద్రపురం,అప్పయ్య పాల్యం, చెంగంభాక్కం, గొల్లవారిపాలెం, చెరివి, చిగురుపాలెం, కొల్లడం తదితర ప్రాంతాల్లో అభ్యర్థి నూకతోటి రాజేష్ పర్యటించారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం ఘనత వైఎస్ఆర్పిపి ప్రభుత్వానికి దక్కిందని వైఎస్ఆర్పిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలువురు కళాకారులు ప్రదర్శించిన కోలాటాలు అందరిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్పిపి మండల నాయకులు, స్థానిక నేతలు,కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగంకు పాల్పడలేదు: డాక్టర్ సునీత

**విశాలాంధ్ర–తిరుపతి:** ప్రభుత్వ విధుల నిర్వహణలో ఎటువంటి అధికారదుర్వినియోగం కు పాల్పడలేదని డా సునీత ఆదివారం ఒక ప్రకటన లో వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల మార్చి 30 వ తేదీన పుత్తూరు లో ఆయుర్వేద ఆసుపత్రికి ఉదయం 9 గంటలకే హాజరు అయ్యానని తరువాత 11 గంటలకు ట్రెజరీ లో పనుల నిమిత్తం వెళ్లినట్లు తెలిపారు.తిరిగి 11:30గంటలకు ఆసుపత్రిలో ఉన్నానని అన్నారు. తను వాడే కార్ రిపేరు కావడం తో వేరొకరి కార్ తీసుకొచ్చానని అన్నారు.తిరుపతి లో తమ ఇంటి పనులు ఓ ప్రయివేటు కాంట్రాక్టర్కు అప్పగించామని, ఆరోగ్య సిబ్బందిని ఎవరిని పనుల్లో వాడుకోలేదని తెలిపారు.మార్చి 31 న విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో హరి హరీ.. హతవిధీ..? అన్న శీర్షిక తో తిరుపతి ఆరోగ్య శాఖ లో దారుణాలు పై వార్త ప్రచురించిన నేపథ్యంలో పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆయుర్వేద వైద్యులు డా సునీత వివరణ ఇచ్చారు.

## పలువురు యువత టీడీపీలో చేరిక

**విశాలాంధ్ర–పలమనేరు:** పలమనేరు మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డుకు చెందిన పలువురు వైకాపాకు చెందిన మరియు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకున్న యువత మాజీ మంత్రి అమరనాథ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఆయన వారికి కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. గంట ఊరు కాలనీకి చెందిన ఈశ్వరమ్మ, అలివేలమ్మ, పరమేష్, హరి,వెంకటరమణ, జయకుమార్, రెడ్డి, భరత్, హరి,తన్వీర్, తులసీరామ్ రంజిత్ కుమార్ లతో పాటు కొత్త ఓటర్లుగా నమోదైన హరిప్రసాద్, హసేన్, సిద్దిక్, వరప్రసాద్, సుహేల్,షాహిద్, గంగరాజు,,షాహిన్షా, మహేష్, బాలు తదితరులు పార్టీలో చేరారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వారు ఆయనకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుట్టి,శ్రీధర్,అబ్దుల్లా,జగదీష్ మరియు స్థానిక వార్డు ఇంచార్జి గిరి, వెంకటేష్, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు

## చంద్రబాబునాయుడుకు రుద్రాక్షలు అందజేత

**విశాలాంధ్ర–శ్రీకాళహస్తి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు ఆదివారం ఎంజీఎం సంస్థల డైరెక్టరు గుడ్లూరు మయూర్, ఆయన సతీమణి ఐశ్వర్య లక్ష్మి కలసి రుద్రాక్షలు అందించారు. శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్రజాగళం సభ ముగించుకుని తిరుగు ప్రయాణం కోసం ఎంజీఎం ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చంద్రబాబునాయుడు వెళ్లినపుడు గుడ్లూరు మయూర్, ఐశ్వర్య లక్ష్మీ ఈ రుద్రాక్షలు ఇచ్చారు. కాగా తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ కు ఎంజీఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు రుద్రాక్ష మాలను అందించారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

**విశాలాంధ్ర–శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి మండలానికి చెందిన పలువురు వైసీపీ నేతలు ఆదివారం బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరిన టీడీపీలో చేరారు. వీరికి నారా చంద్రబాబునాయుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో జయకృష్ణ యాదవ్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ యాదవ్, ల్యాంకో మోహన్ నాయుడు, వేంకటాద్రి యాదవ్, భూపతి యాదవ్, ప్రసాద్ యాదవ్, మురళి, వెంకటేష్ గౌడ్, జగదీశ్ గౌడ్, కోబాకు ఎంపీటీసీ గౌరమ్మ, చెల్లూరు ఎంపీటీసీ రాధమ్మ, ఎండీ పుత్తూరు ఎంపీటీసీ పద్మమ్మ, చెల్లూరు సర్పంచ్ జనార్ధన్, రజక ప్రెసిడెంట్ మురళి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, సురేష్, ముని కుమార్, మద్దు మణి, రవి, చంద్రరాజు, ఆటో గోపి, ఎంపీటీసీ చంద్ర, రాజారెడ్డి, అంకయ్య, కృష్ణయ్య, శ్రీను, పుటం రాజా, మధు, లెనిన్, సాయి, జ్యోతి నారాయణ, రాజేష్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, పల్లం శ్రీనివాసులు, కోటయ్య, మురగయ్య, బాబ్జి, ఢిల్లీ రెడ్డి, హరిరెడ్డి, గురవయ్య యాదవ్ వారి మిత్రబృందం సుమారు 200 మంది ఉన్నారు.

## పోలీసుల నిఘా లోపం-వరుస దొంగతనాలు

**విశాలాంధ్ర–రామచంద్రపురం :** మండలంలోని పలు గ్రామాల్లో వరుసగా దొంగతనాలు జరుగుతున్నా మనకెందుకులేనని పోలీసులు చేతులెత్తేశారు ఉదాహరణకు నెత్త కుప్పం గ్రామంలో గత రెండు నెలలుగా వరుస చోరీలు జరుగుతున్న చోద్యం చూస్తున్న పోలీసులు, నెత్త కుప్పం గ్రామంలో నివసిస్తున్న పి. చెంగల్రాయలు ఇంటిలో 32 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. పి దొరస్వామి ఇంటిలో మూడు లక్షల 45 వేల రూపాయలు నగదు చోరీ , 30వ తేదీ రాత్రి లక్ష రూపాయలు విలువ చేసే ద్విచక్ర వాహనము చోరీ కాబడింది , %రాజూ 03 ఎం% 7857 నెంబర్ గల అపాచీ ద్విచక్ర వాహనము చోరీ కాబడిందని, బాధితులు గ్రామస్తులు పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు పోలీసుల నిఘా లోపం వల్లే మా పల్లెలో దొంగతనాలు ఎక్కువయ్యాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అలాగే రాత్రి సమయంలో మద్యం ప్రియులు ఇష్టారాజ్యంగా పవిత్రమైన దేవాలయాలు మద్యం సేవిస్తూ హల్చల్ చేస్తున్నా మనకెందుకులే అని చూచి చూడనట్లు పోలీసులు వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది రాయలచెరువు కట్టపై ఔట్ పోస్ట్ ఉన్నా ఆ ప్రాంతంలో మద్యం ప్రియుల అడ్డాగా మారింది ప్రజలకు ఉపయోగం లేదని చెప్పాలి ఎన్నికల సమయంలో ఇంకా ఎలాంటి ఉపద్రవం ముంచుకొస్తుందో అని ప్రజలు భయాందోళనలు గురవుతున్నారు దీనిపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## వైసిపిలో చేరిన అక్కుర్తి ఎస్టి కాలనీ వాసులు

**విశాలాంధ్ర – శ్రీకాళహస్తి :** అక్కుర్తి ఎస్టి కాలనీకి చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన 27 కుటుంబాల సభ్యులు వైసిపిలో చేరారు. శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి ఎస్టి కాలనీలోని టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 27 కుటుంబాలు ఆదివారం రాత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రముఖుల్లో రెడ్డయ్య, మహేష్, రామమూర్తి, చలపతి, మనీ, జగదీష్, సాల్మన్, శివ, కాటయ్య, పున్నయ్య, ఎస్. పోలయ్య, ఎస్. పోలయ్య, గంగయ్య, రమణ, మహేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టినప్పటి నుంచి నిరుపేదలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు దాస సుబ్రహ్మణ్యం వైఎస్ఆర్పిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైకాపాలో చేరిక

**విశాలాంధ్ర–పాకాల :** పాకాల మండలం కే.వడ్డేపల్లికి చెందిన టీడీపీ నాయకుడు బి.చుక్కాలింగం వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ,ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవలకు ఆకర్షితుడై తాను వైకాపాలో

చేరినట్లు ఆయన తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని , ప్రజలకు మరింత మంచి, మెరుగైన పాలన కోసం మరలా వైకాపా ప్రభుత్వం రావాలన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయం కోసం పనిచేసి తప్పక గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

## పలువురు వైకాపాలో చేరిక

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని చిన్నూరు గ్రామం నందు జరిగిన కార్యక్రమంలో గంగవరం పంచాయతీకి చెందిన చిన్నూరు,రొంటకుంట్ల,మన్నాయనపల్లి,నడింపల్లి, డ్రైవర్స్ కాలనీ మరియు కీలపట్ల పంచాయతీకి చెందిన నలసానిపల్లి గ్రామాలకు సంబంధించి తేదేపా, జనసేన పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే వెంకటేగౌడ పార్టీ కండువా కప్పి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కుల,మత,ప్రాంత బేధాలు లేకుండా జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని మెచ్చి త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో పలమనేరులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేయడమే తమ కర్తవ్యంగా భావించి ఈరోజు ఇంత మంది వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్న ప్రతిఒక్కరికి స్వాగతం పలికారు.

## ఆపస్' అసెంబ్లీ ఇన్చార్జిల నియామకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) అసెంబ్లీ ఇన్ ఛార్జిలను నియమించారు. శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మగుడివీధిలో గల సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం ఆపస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్చార్జిలను ప్రకటించారు. తిరుపతికి డాక్టర్ మొర్రమేకల దేవరాజులు... చంద్రగిరికి పట్టాభి, శ్రీకాళహస్తికి మునీంద్రబాబు, సత్యవేడుకు దాము, వెంకటగిరికి రామకృష్ణ, సూళ్లూరుపేటకు మోహన్ కృష్ణ, గూడూరుకు వెంకటప్రసాద్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, సాంబిరెడ్డి, రాష్ట్ర పరిశీలకులు ఎం చక్రపాణి, జిల్లా సహాధ్యక్షులు డాక్టర్ దేవరాజులు, రాష్ట్ర కార్యదర్శి దివాకర్, కోశాధికారి పట్టాభి, దాము, బలరాం నాయుడు,రమేష్, వెంకట కాంతారావు, జయ చంద్రారెడ్డి, కళ్యాణ్, జగదీష్ పాల్గొన్నారు.

## ఈస్టర్ వేడుకల్లో బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో గల లూథరన్ చర్చిలో ఆదివారం నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాల్గొన్నారు. అక్కడ ఏసు, క్రీస్తును ప్రార్థించారు. అదేవిధంగా క్రైస్తవులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఈ రంగులు మార్చరా సారూ ..?

విశాలాంధ్ర- గుడిపాల: గుడిపాల మండలం లోని మండల వ్యవసాయ సాకా కార్యాలయానికి వైకాప రాగులు తొలగించని అధికారులు ఎన్నికలు కోడ్ అమలులోకి వచ్చి 13 రోజులు గడిచినా అధికారులు ఈ రంగులను తొలగించకుండా చోద్యం చూస్తున్నారు. వ్యసాయ సాకా కార్యాలయము మండల ప్రధాన కేంద్రంలో ఉండటం గమనార్హం. ఈ రంగులు ఎ అడికికి కనబడలేదా లేక ఎవరు గమనిస్తారులే అని వదిలేసార, సంబంధిత అధికారులను ఎన్నికల నియమావళి ఉల్లంగన ప్రకారం వేటు వేయ వలిసిందిగా ప్రతిపక్ష నాయకులు డిమాండు చేస్తున్నారు.

# నాయుడుపేట సిద్ధం సభ నిర్వహణకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-నాయుడుపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ 4వ తేదీన నాయుడుపేట పట్టణంలో నిర్వహించనున్న సిద్ధం సభ నిర్వహణకు ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ఆదివారం సభాస్థలిని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైసీపీ నేతలు పరిశీలించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం నాయుడుపేట నందు ప్రచార సభ నిర్వహించిన విషయం తెలిసిందే.ఈసభకు భారీ జన సమీకరణ తెలుగుదేశం పార్టీ నాయకులు చేశారు. చంద్రబాబు నాయుడు గంటకు పైగా ఈ ప్రచార సభలో ప్రసంగించారు. ఈ ప్రసంగానికి జనాల నుంచి విశేష స్పందన లభించిన విషయం తెలిసిందే. దీంతో వైకాపా నేతలు సిద్ధం సభను ఘన విజయం సాధించేలా చేయాలని భావిస్తున్నారు. నియోజకవర్గం లోని ప్రతిగ్రామం నుంచి కార్యకర్తలు సభకు హాజరయ్యేలా ప్రణాళికలు రచిస్తున్నారు. సభాస్థలిని పరిశీలించడానికి చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు కార్యకర్తలు సమన్వయంగా పనిచేసి సీఎం జగన్ మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి,సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎన్టీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి, శ్రీ చెంగాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి,షేక్ షబ్బీర్,పలువురు వైసిపి నాయకులు ఉన్నారు

## రాజశేఖర్‌కు ఘనసత్కారం

### ప్రధానోపాధ్యాయుడు పదవి విరమణ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ పదవి విరమణ ఘనంగా ఆదివారం జరిగింది. పదవి విరమణ సత్కారానికి ముగ్గురు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. పదవి విరమణ లో భాగంగా ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ జన్మనిచ్చిన తల్లికి పాదాభివందనంతో తల్లిని సత్కరించి తన పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి ఎదుర్కోవాల్సిన చేదు తీపి సమయం.పదవీ విరమణ ప్రతి ఒక్కరి జీవితంలో రోజువారీ పనికి విశ్రాంతి అవసరమయ్యే సమయం వస్తుంది. వక్తలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులు తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశాను అద్భుతమైన సిబ్బందితో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో కె వి బి పురం మండల విద్యాశాఖ అధికారి తుమ్మూరు లక్ష్మీపతి, మండల విద్యాశాఖ అధికారులు కే రవీంద్రనాథ్, రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం, బి ఎన్ కండ్రిగ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోహన్ బాబు, కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఉపాధ్యాయులు బృందం, పురుషోత్తం, యువ శ్రీ మురళి, రోసనూరు రామచంద్రయ్య, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొని సత్కరించారు.

## శేషాద్రి నగర్‌కు వరాల జల్లు

### ఆత్మీయ సమావేశంలో పులివర్తి నాని హామీలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం, శేషాద్రి నగర్ లో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్మశాన వాటిక, వీధిలైట్లు, తాగునీరు వంటి సమస్యలు పరిష్కారించాలని కోరారు. రేషన్ కోసం ఒక స్టోర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. పై సమస్యలు పరిష్కారంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. శేషాద్రి నగర్ ప్రత్యేక పంచాయితీ ఏర్పాటు కోసం కూడా కృషి చేస్తానని పేర్కొన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నాని కోరారు.

## వ్యవసాయ బోర్ల వద్ద స్టార్టర్ కేబుల్ వైర్లు చోరీ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని నల్లవెంగనపల్లి పంచాయతీ కలిమిచేను గ్రామ పరిసరాల్లో వ్యవసాయ బోర్లు వద్ద స్టాటర్లు,కేబుల్ వైర్లు చోరీ జరిగినట్లు బాధిత రైతులు చెప్పారు.శనివారం రాత్రి రైతుల పొలాల్లో గుర్తు తెలియని దొంగలు చోరీ చేసినట్లు వివరించారు.ఈ క్రమంలో రైతులు చిన్నబ్బారెడ్డి, రామిరెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి రైతుల వ్యవసాయ బోర్లు దగ్గర దొంగతనం జరగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఈ మేరకు రైతు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ కొరవడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

## చిత్తూరులో టిడిపికి ప్రజాదరణ చూసి వైసిపి విమర్శలు

### చిత్తూరు ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు అసెంబ్లీ సెగ్మెంట్లో టిడిపి జనసేన బిజెపి పార్టీ అభ్యర్థికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే వైసీపీ విమర్శ చేస్తుందని చిత్తూర్ టిడిపి జనసేన బిజెపి ఉమ్మ అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఆరోపించారు. ఆదివారం అయినా టిడిపి జనసేన బిజెపి నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వంతో రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందన్న విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. ఎన్నికల్లో వైసిపి పార్టీని ఇంటికి పంపడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చిత్తూరు నియోజకవర్గంలో వాలంటీర్లపై వైసీపీ నేతలు బెదిరించి ఒత్తిడి తెచ్చి రాజీనామా చేయించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ వాలంటరీ వ్యవస్థకు వ్యతిరేకం కాదని టిడిపి అధికారంలోకి వస్తే వారికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వాలంటీర్లు నిష్పత్తిపాతంగా ప్రజలకు సేవ అందించాలి కానీ పార్టీలకు కాదన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజవర్గంలో కొందరు పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇది మంచిది కాదని ప్రజాస్వామ్య దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించే పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. చిత్తు అసెంబ్లీ సెగ్మెంట్లో టిడిపి బిజెపి జనసేన కార్యకర్తల్లో నాయకుల్లో ఎలాంటి విభేదాలు లేవని అందరూ ఉమ్మడి అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు. బిజెపి నేతలు చిట్టిబాబు శ్రీనివాసులు, జనసేన నేతలు దయారాం, యశ్వంత్ పలువురు టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిగురువాడలో వైసీపీ గుడ్ బై చెప్పిన నేతలు

### టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ బ్యాచ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చిగురువాడ గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి ఆయన వర్గీయులు 15 మంది వైసీపీ పార్టీని వీడారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం పార్టీ సమావేశంలో చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పసుపు కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. వి.శివ యాదవ్, యస్. రఫీ, వి.యశ్వంత్, వి.సాయి, కె.రుద్రయ్య, టి.వెంకటేష్, పి.రఘు, యస్.షబ్బీర్, యం.చెంచు రామయ్య, యస్. అబ్దుల్ రహమాన్, విబియస్ యాదవ్, వి.నాగరాజు, వి.నవీన్, వి.భాస్కర్ తదితరులు ఉన్నారు.

# అవినీతి నిరూపించేందుకు ప్రమాణానికి సిద్ధమా..?

## బొజ్జల సుధీర్ రెడ్డికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సవాల్

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** అవినీతిపై నిరూపణకు దైవం వద్ద ప్రమాణం చేసేందుకు సుధీర్ రెడ్డి సిద్ధమా..? అంటూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సవాల్ విసిరారు. శ్రీకాళహస్తి వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. శనివారం జరిగిన ప్రజాగళం రోడ్ షోలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన తీరు హాస్యాస్పదమన్నారు. ఎర్రచందనం, ఇసుక, మద్యంలో మాఫియా కింగ్ సుధీర్ రెడ్డిని పక్కన పెట్టుకొని తనపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మీది పెత్తందార్ల పార్టీ అయితే మాది ప్రజల పార్టీ అని ఆ ప్రజా బలంతోనే రానున్న ఎన్నికల్లో గెలవబోతున్నామని జోశ్యం చెప్పారు. బొజ్జల కుటుంబ పాలన వల్లే స్కిట్ మూతపడిందనీ, అర్హత లేని వారికి సైతం కాసులకు కక్కుర్తి పడి ఉద్యోగాలిచ్చేయడంతో కనీసం జీతాలు చెల్లించలేని స్థితిలో అది మూతపడిందని వివరించారు. ఎస్ఎస్ కెనాల్ పనుల్లో బొజ్జల కుటుంబం రూ.7 కోట్లు కమిషన్ అడగడంతో ఆ పనులకు బ్రేకులు పడ్డాయని ఆయన ఆరోపించారు. ఆలయంలో అవినీతిపై చంద్రబాబు మాట్లాడారని... శివయ్య గుడి నుంచి బంగారం, వెండి దోచుకెళ్ళింది బొజ్జల కుటుంబం కాదా అంటూ ఆరోపించారు. తమ హయాంలో పాలక మండలి ద్వారా 33 అనుబంధ ఆలయాలను ఆధునీకరించి కుంభాభిషేకాలు నిర్వహించామని... అందులో ఒకటి సుధీర్ రెడ్డి స్వగ్రామమైన ఊరందూరు కూడా ఉందని తెలిపారు. తన ఒత్తిడి వల్ల ల్యాంకో పరిశ్రమ 15 రోజులు మూతపడిందని ఆరోపించిన చంద్రబాబు, ఆ ఆరోపణలు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేస్తానన్నారు. మరి నిరూపించలేకుంటే చంద్రబాబు తన పదవికి రాజీనామా చేస్తారా అంటూ సవాల్ విసిరారు. ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధిపై, 30 ఏళ్లలో బొజ్జల చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఇకనైనా చంద్రబాబు, లోకేష్, సుధీర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. లేకుంటే రానున్న ఎన్నికల్లో ప్రజలే గట్టి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉన్నం వాసుదేవ నాయుడు, గుమ్మడి బాలకృష్ణయ్య, జయ గోపాల్, పసల సుమతి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అనుబంధ సంఘాలతో నేదురుమల్లి భేటీ

**విశాలాంధ్ర- వెంకటగిరి:** సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి పార్టీపై ప్రజాభిమానం మరింత పెంచేలా అనుబంధ సంఘాల నాయకులు కృషి చేయాలని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం నేదురుమల్లి నివాసంలోని ఎన్ జే ఆర్ భవన్ లో పార్టీ బలోపేతం పై వైయస్సార్సిపి అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనుబంధ సంఘాలు గ్రామ స్థాయి నుండే పార్టీ బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్సీపీ యువత, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. టిడిపి బూటకపు హామీలను వివరిస్తూ గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన వైనాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు.

### పార్టీ కోసం కష్టపడే వారికి అండ

నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి విజయానికి కష్టపడి పని చేసే నాయకులు కార్యకర్తలకు ఎప్పటికీ నేదురు మల్లి కుటుంబం అండగా నిలుస్తుందని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నాయకులకు అనుబంధ విభాగాల నేతలకు భరోసా ఇచ్చారు. దీంతో వారిలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఇంకా నేదురుమల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో పింఛన్లు అందుకునే అవ్వ తాతలపై టిడిపి పగబట్టి నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేయించి వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ అందించే కార్యక్రమాన్ని రద్దు చేయించే కుట్ర చేసిందని ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ 4న నాయుడుపేటలో పాల్గొనే ఎన్నికలకు మేమంతా సిద్ధం కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గంలో నుంచి భారీ సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొంటారని తెలిపారు. ఏప్రిల్ 5 నుంచి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో తాను ప్రచారంలో పాల్గొంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల నాయకులు నియోజకవర్గంలోని అన్ని మండలాల క్రియాశీలక నాయకులు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మరణాన్ని జయించిన ఏసుక్రీస్తు ఘనంగా ఈస్టర్

**విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ :** మండలంలోని పలు మందిరాలలో సంఘాలలో క్రైస్తవులు ఆదివారం ఘనంగా ఈస్టర్ వేడుకలను జరుపుకున్నారు. నీర్పా కోట గ్రామంలో ఉన్న ఇవాంజికల్ చర్చ్ ఆఫ్ ఇండియా (ఈ సి ఐ) మందిరంలో ప్రత్యేకంగా ప్రేమ విందు ఏర్పాటు చేశారు ఈ సంఘంలోని విశ్వాసులు 40 రోజులపాటు ఉపవాసం ఉండి సంఘవిశ్వాసులకు పేదలకు ప్రేమ విందు ద్వారా ఆకలి తీర్చారు. దైవ సేవకులు ఎం జయపాల్ ఏసుక్రీస్తు పునరుద్దానం విశిష్టతను గూర్చి ఈస్టర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన సందర్భాలలో ఒకటి. ఇది పాత నిబంధన యొక్క ప్రవచనాల నెరవేర్పును మరియు మానవజాతి అందరికీ దేవుని రక్షిత ప్రణాళిక యొక్క వెల్లడిని సూచిస్తుంది. పాపం బారి నుండి మరియు పాప శిక్ష నుండి మనల్ని విముక్తి చేసిన మరణంపై, యేసు సాధించిన విజయాన్ని కూడా ఇది గుర్తు చేస్తుంది. ఈస్టర్ క్రైస్తవులకు పవిత్రమైన వేడుక, గొప్ప శుక్రవారం రోజున యేసుక్రీస్తు శిలువపై మరణించాడు, శిలువపై మరణించిన ఏసుక్రీస్తు మూడు రోజుల తర్వాత అతని పునరుత్తానాన్ని జరుపుకుంటారు. క్రీస్తు క్రైస్తవ మతానికి మూలస్తంభంగా ఉన్నందున, ఇది అన్ని విందులలో అత్యంత ముఖ్యమైనది, ఎందుకంటే ఇది లెంట్ ముగింపును సూచిస్తుంది, ఇది నలభై రోజుల వ్యవధిని సూచిస్తుంది, ఈ సమయంలో క్రైస్తవులు నలభై రోజులు ఉపవాసం ఉంటారు మరియు ఈస్టర్ కోసం పశ్చాత్తాపాన్ని ఆచరిస్తారు. మృతులలో నుండి లేవబడిన క్రైస్తవ విశ్వాసం క్రీస్తు మరియు ప్రభువుగా జీవితం కొత్త నిబంధన రచన ప్రకారం యేసు మృతులలో నుండి మొదటి జన్మించారు దేవుని రాజ్యానికి నాంది పలికాడు యాత్ర తన శిష్యులకు కనిపించాడు పాపాన్ని క్షమించి మరియు పశ్చాత్తాపడిన వారికి బాప్తిసం ఇచ్చి గొప్ప మిషనరీగా అపోస్తులను పిలిచాడు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## అనుబంధ కమిటీ సభ్యుల సమావేశంలో మస్తాన్ యాదవ్

**విశాలాంధ్ర-వెంకటగిరి:** ఎంజిఆర్ బంగ్లా నందు తిరుపతి జిల్లా వెంకటగిరి వైస్సార్సీపీ అనుబంధ కమిటీల సభ్యుల సమావేశంలో పాల్గొన్న వైస్సార్సీపీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రభుత్వం ప్రతి ఇంటికి చేసిన మంచి గురించి చెబుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కలిసికట్టుగా పనిచేస్తూ జగనను మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,మస్తాన్ యాదవ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4 నుండి 8వరకు అన్నమయ్య వర్ధంతి ఉత్సవాలు

### - ఏప్రిల్ 4న అలిపిరిలో మెట్లోత్సవం

**విశాలాంధ్ర-తిరుపతి:** పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద ఏప్రిల్ 4వ తేదీ టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో మెట్లోత్సవం వైభవంగా జరుగనుంది. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, భజన మండళ్ల కళాకారులు ఉదయం 6 గంటల నుంచి అన్నమాచార్యుల వారి "సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం" నిర్వహిస్తారు. అనంతరం శాస్త్రోక్తంగా మెట్లపూజ జరుగనుంది. ఆ తరువాత కళాకారులు సంకీర్తనలు గానం చేస్తూ కాలినడకన తిరుమలగిరులను అధిరోహిస్తారు. టీటీడీ ఉన్నతాధికారులు, రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన భజన మండళ్ల కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అన్నమాచార్య వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 5వ తేదీన తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో గోష్ఠిగానం, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 6 నుండి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సాహితీ సదస్సులు, తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# టిడిపి ముమ్మరంగా ప్రచారం

**విశాలాంధ్ర- వెంకటగిరి:** వెంకటగిరి పట్టణంలోని 5వ వార్డు, కాలేజీమిట్ట మరియు 11వ వార్డ్, రాణ పేట నందు ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని మాజీ శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

## 9న ఉగాది కవి సమ్మేళనం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** ధూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది సందర్భంగా ఈ నెల 9వ తేదీ మంగళవారం సాయంత్రం 4గంటలకు కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు వేదిక ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేటలో గల బాలికల ఉన్నత పాఠశాలలో ఈ కవి సమ్మేళనం ఉంటుందన్నారు. ఉగాది కవి సమ్మేళనంతో పాటు ఇటీవల మృతి చెందిన కవి, రచయిత లగడపాటి భాస్కర్ జ్ఞాపకార్థం వారి కుమార్తెలు కిరణ్మయి, కృష్ణ శశి లు లగడపాటి భాస్కర్ సాహితీ పురస్కారాలు శతావధాని ఆముదాల మురళి, రచయిత చెంచుకృష్ణ పిళ్ళై కు ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు,భాషాభిమానులు హాజరై విజయవంతం చేయాలని యువశ్రీ మురళి విజ్ఞప్తి చేశారు.

## కలసికట్టుగా పనిచేద్దాం

**విశాలాంధ్ర- గంగవరం:** కలసి కట్టుగా పనిచేసి ఉమ్మడి అభ్యర్థి అమరనాద్ రెడ్డిని భారీ మెజాటితో గాలిపించాలని టీడీపీ, జనసేన నాయకులు సమావేశంలో కోరారు. ఆదివారం పశు పాతూర్ పంచాయతీ పరిధిలోని జనసేన, టీడీపీ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశంలో హయాంలో పంచాయతీ అభివృద్ధి చెందని స్వర్గీయ రామకృష్ణ రెడ్డి గొర్రెలదొడ్డి గుర్తించి, గ్రామంలో తాగునీటీ సౌఖ్యాం, ఉన్నత పాఠశాల మంజూరు చేయించి మా అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని దీని మేము రుణపడి ఉన్నామని గుర్తు చేసుకొన్నారు. జరగబోవు ఎన్నికల్లో అమరన్నను భారీ మెజారిటీ తో గెలిపించడమే తమ ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకటప్ప, శేఖర్, సోమశేకర్, సోము, వెంకటప్ప,రెడ్డప్ప, వేంకటాద్రి,అశోక్, శ్రీనివాసులు, వాసరాయప్ప, రామాంజులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనివాసపురం నివాసితులకు తీపి కబురు

### టీడీపీ రాగానే విడతల వారిగా అభివృద్ధి పనులు

### ఆత్మీయ సమావేశంలో పులివర్తి సుధారెడ్డి వెల్లడి

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :**తిరుపతి రూరల్ మండలం, శ్రీనివాసపురంకు చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి తీపి కబురు అందించారు. ఆదివారం శ్రీనివాసపురం మహిళలతో మహిళగా శక్తికి అండగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే శ్రీనివాసపురంలో నీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం తెలుగు గంగ నీళ్లు తీసుకురావడం జరుగుతుందన్నారు. నూతనంగా శ్రీవినాయక స్వామి నిర్మాణం చేపట్టడం, అండర్ డ్రైనేజ్ నిర్మాణం, తుడ పార్క్ అభివృద్ధి పరచడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు విడతల వారిగా చేపట్టడం జరుగుతుందన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేసి నిఘా పెంచుతామన్నారు. కుల, మత, వర్గ, వర్ణ వివక్ష లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. మే13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి సుధారెడ్డి కోరారు.

## టీటీడీ హుండీ ఆదాయానికి అరుదైన రికార్డ్

### 25 నెలలుగా వరుసగా రూ. 100 కోట్ల మార్కుని దాటిన రాబడి

**విశాలాంధ్ర - తిరుపతి :**తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు హుండీ ద్వారా సమర్పించే కానుకులకు మరో రికార్డ్ నమోదయింది. రెండేళ్లకు పైగా 25 నెలలపాటు వరుసగా రూ.100 కోట్ల మార్క్ ని దాటి గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం సమకూరినట్లు టీటీడీ వర్గాల్లో చర్చ సాగుతోంది. కాగా మార్చి నెలలో శ్రీవారికి హుండి ద్వారా రూ.118 కోట్ల మేరకు ఆదాయం సమకూరింది. కరోనా కాలం తర్వాత ప్రతిరోజు సరాసరి హుండీ కానుకలు రూ.4 కోట్లు తగ్గకపోవడం వలనే ఈ రికార్డు సొంతమైనట్లు టిటిడి వర్గాలలో చర్చ సాగుతోంది.

## మోహిత్‌ను ఆదరించండి : చెవిరెడ్డి లక్ష్మీ

**విశాలాంధ్ర-తిరుపతి రూరల్ :**చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరిం చండి.. మే 13న జరిగే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మె ల్యేగా గెలిపించండి.. మీ అందరికీ అందుబాటులో ఉంటాడు.. ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధిని యథావిధిగా కొనసాగిం చడానికి మోహిత్ కు ఒక్క అవకాశం ఇవ్వండి.. అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట పంచాయతీ పరిధిలో "మీతోనే మీ మోహిత్ " కార్యక్రమాన్ని చెవిరెడ్డి లక్ష్మీ ఆదివారం నిర్వహించారు. ఆమెకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికి ప్రతి ఇంటా హారతి పట్టి ఆత్మీయతను పంచారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యదా విధిగా కొనసాగాలంటే మోహిత్ కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్‌ఎఫ్ఎమ్ బిజినెస్ బ్రిలియన్స్ అవార్డ్స్

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్:**రెడ్ఎఫ్ఎమ్ బిజినెస్ బ్రిలియన్స్ అవార్డ్స్ .. సన్‌గ్రూప్ వారి 93.5 రెడ్ఎఫ్ఎమ్ రేడియోలో వ్యాపార రంగంలో తిరుపతి దిగ్గజ వ్యాపారవేత్తలు మరియు యువ యువ వ్యాపారవేత్తల ప్రోత్సాహాన్ని అందించడానికి, ఇందులో భాగంగా తిరుపతి భీమా రెసిడెన్సీ తిరుపతిలోని ప్రముఖ వ్యాపారవేత్తలకు రెడ్ఎఫ్ఎమ్ బిజినెస్ అవార్డులను అందించింది.రెడ్ఎఫ్ఎమ్ రీజినల్ హెడ్ శ్యామ్, క్లస్టర్ హెడ్ శ్రీధర్, మనోహర్ హాస్పిటల్ డాక్టర్ రామచంద్ర వివిధ రంగాలకు అవార్డులకు బిగ్ బాస్ ఫ్రేమ్ ఆర్జే చైతూ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ ఎఫ్ఎం జయంత్ యోగి, ఆర్జేలు తిరుపతి వ్యాపారవేత్తల పాల్గొన్నారు.

## జనసేనలో బలిజసేనతో కలసి చేరిన ఆర్కాట్ కృష్ణ ప్రసాద్

**విశాలాంధ్ర-తిరుపతి:**భారత రాష్ట్ర సమితి తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ దాదాపుగా 150 మందితో కలిసి ఆదివారం జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పత్రికా ప్రతినిధులతో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నేనొక యూట్యూబ్ లో వీడియో చూశానని ఆ వీడియోలో తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన ఆభినయ్ తను తిరుపతికి అప్డేటెడ్ వర్షన్ అని అన్నారని కానీ వాస్తవానికి భూమన అభినయ్ తిరుపతికి వైరస్ లాంటివాడని కరోనా వైరస్ కన్నా అభినయ్ అనే వైరస్ చాలా ప్రమాదకరమైందని ఈ అభినయ్ అనే వైరస్ ను గాజు గ్లాసుతో అణిచివేస్తామని చెప్పారు. తిరుపతి అభివృద్ధి బాటలో మొదటి స్థానంలో నిలవాలంటే తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరారు 24 గంటలు మీకు అందుబాటులో ఉంటూ తిరుపతి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.జనసేనలో చేరిన నాయకుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరడంతో నా చిరకాల కోరిక నెరవేరిందని పవన్ కళ్యాణ్ అభిమానిగా ఆయన స్థాపించిన పార్టీలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గారిని అఖండ మెజారిటీతో గెలిపించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆరని ఒక మంచి నాయకుడని తిరుపతిలో ఆయన గెలుపుకు ఉమ్మడి పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా ముందుకు వస్తున్నారు అన్నారు.

జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ జనసేనలో చేరడం సంతోషించ తగ్గ విషయం అన్నారు తిరుపతిలో జనసేన పార్టీ రోజురోజుకు మరింత బలపడుతుందని ఇప్పటికే తిరుపతిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాలామంది జనసేనలో చేరారని వైసిపి అరాచకాలను ఎదిరించాలన్న వారి అక్రమాలను అడ్డుకట్ట వేయాలన్న అది ఒక జనసేన పార్టీ వలన మాత్రమే సాధ్యమవు తుందన్నారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను అఖండమైన భారీ మెజారిటీతో తిరుపతి ప్రజలు కచ్చితంగా గెలిపించుకుంటారన్నారు వైకాపా అక్రమార్కుల నాయకుల చేతిలో బంది అయిన తిరుపతికి విముక్తి కలగాలంటే అది కేవలం ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని అన్నారు.

## నెత్తుకుప్పంలో టిడిపి కార్యాలయం ప్రారంభించిన తిరుమల రెడ్డి

**విశాలాంధ్ర-రామచంద్రాపురం :**మండలంలోని నెత్తకుప్పంలో తెలుగుదేశం పార్టీ డివిజనల్ కార్యాలయంను సీనియర్ నాయకులు జె డి జగన్ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా జెడి జగన్ మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు అదేవిధంగా గ్రంథాలయం,చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని తెలిపారు, నిరంతరం ప్రజల సౌకర్యార్థం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు రాయల చెరువు కట్ట పైన ఉన్న పంచాయతీలు ఎన్ ఆర్ కమ్మపల్లి , పుల్లమ నాయుడు కండ్రిగ, నెత్త కుప్పం, వేప కుప్పం నాలుగు పంచాయతీలను కలుపుకుని ఈ డివిజనల్ కార్యాలయం ప్రారంభించడం జరిగిందని అదేవిధంగా నెత్తుకుప్పం బస్టాండ్ కూడలిలో వేసవికాలం దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ప్రారంభించామన్నారు ఈ డివిజన్ కార్యాలయంలో కొత్త ఓటర్లు నమోదు చేయడం డబుల్ ఎంట్రీ ఓట్లను తొలగించడం జరుగుతుందని తెలిపారు గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు అదేవిధంగా టిడిపి కార్యకర్తలకు ఎక్కడైనా ఇబ్బందికరమైన ఘటనలు జరిగితే వెంటనే పరిష్కరించివారికి భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా బస్టాండ్ నందు నిత్యం ప్రజలకు అవసరాల మేరకు ఒక జిరాక్స్ సెంటర్ మరియు వారు ఇక్కడ కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవడానికి పక్కన ప్రత్యేక గదిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రతిరోజూ అన్నీ దినపత్రికలు, టీవీ ఏర్పాటు చేసినట్లు ఈ సదవకాశాన్ని అందరూ ప్రతి ఒక్క తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అందరూ సమిష్టి కృషితో పులివర్తనానిని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాబిళ్ళ గిరిబాబు నాయుడు మండల యువత ప్రెసిడెంట్ సివి ప్రసాద్, జిల్లా తెలుగుదేశం కోశాధికారి ఉమాపతి నాయుడు ,చిత్తూరు జిల్లా యువత జనరల్ సెక్రెటరీ ఢిల్లీనాథరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, కొట్టే ధనంజయ రెడ్డి, మురళీ మోహన్ నాయుడు , ఎన్ ఆర్ కంపల్లి చిట్టిబాబు నాయుడు, కేకే పుర మాజీ సర్పంచ్ రాఘవేంద్ర , గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్ జయచంద్ర, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఏ శ్రీనివాసులు, స్థానిక నాయకులు యారం సిద్ధయ్య, మనోహర్ రెడ్డి, చరణ్ తేజ, చిరంజీవి,యారం రవిశంకర్, ఓంకార్, నవీన్, శ్రీకాంత్, శశిధర్ బిజెపి,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లీస్ అంజికి రెడ్ ఎఫ్ఎం మోస్ట్ పాపులర్ బిజినెస్ బ్రిలియన్స్ రెస్టారెంట్ 2024 అవార్డు



**విశాలాంధ్ర - తిరుపతి :** తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ నగర అధ్యక్షుడు చిల్లీస్ రెస్టారెంట్స్ అండ్ హోటల్స్ అధినేత చిల్లీస్ అంజి కి తిరుపతి రెడ్ ఎఫ్ఎం యాజమాన్యం బిజినెస్ బ్రిలియన్స్ అవార్డ్స్ 2024 నందు మోస్ట్ పాపులర్ రెస్టారెంట్ ఇన్ తిరుపతి అవార్డును అందజేసింది. ఓ ప్రైవేట్ హోటల్లో జరిగిన రెడ్ ఎఫ్ఎం కార్యక్రమంలో చిల్లీస్ అంజినీ యాజమాన్యం ఘన స్వాగతం పలికి ప్రధానం చేశారు. ఈ అవార్డు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి రెడ్ ఎఫ్ఎం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వాలంటీర్లు, పింఛన్ దారులపై కక్ష తగదు

**విశాలాంధ్ర-వెంకటగిరి :** వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడిప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా.. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమ లులో క్షేత్రస్థాయిలో ఎలాంటి పైరవీలు, లంచాలకు తావులేకుండా.. కుల, మత, ప్రాంత, వర్గాలకు అతీ తంగా.. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకా లను ఠంఛనుగా అందజేయడంలో కీలకంగా ఉన్న వలంటీర్లపై రాష్ట్ర మాజీ ఎన్నికల ప్రధాన అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ద్వారా టిడిపి నాయకులు వాలంటీర్లపై ఎన్నికల సంఘానికి అసత్య ఆరోపణలతో ఫిర్యాదులు చేయిస్తున్నారని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. స్థానిక ఎన్ జే ఆర్ భవన్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కష్టం లేకుండా నెలనెలా ఒకటో తారీఖు పొద్దున్నే తలుపుకొట్టి మరీ పింఛన్లు అందజేస్తున్న ఈ వలంటీ ర్లపై ఫిర్యాదు చేసిన క్రమంలో ఈ నెల అవ్వా తాతలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తదితర పింఛన్ లబ్ధిదారులను మళ్లీ టీడీపీ పాలనలో మాదిరిగా ఇబ్బందులకు గురి చేసి లబ్ధి పొందాలనుకోవడం టిడిపి నాయకులకు సరికాదని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తామని ఒకసారి, లేదు లేదు కొనసాగిస్తామని మరోసారి, ఉన్నవారిని తీసేసి కొత్తవారిని పెడతామని ఇంకోసారి చెబుతూ వాలంటీర్ వ్యవస్థ పై అక్కసు వెలగక్కుతున్నారని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మళ్లీ ఏర్పాటు తధ్యమని వాలంటీర్ వ్యవస్థను మరింత మెరుగ్గా పటిష్టంగా అమలు చేస్తామని చెప్పారు.

**సీఎం వైఎస్ జగన్ సిద్ధం సభలకు అనుహస్పందన...**

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పార్లమెంటు పరిధిలో నిర్వహిస్తున్న సిద్ధం సభలకు వైఎస్ఆర్సిపి శ్రేణులనుంచే కాక రాష్ట్ర ప్రజానీకం నుండి అనూహ స్పందన లభిస్తుందని నేదురుమలి తెలిపారు. ఏప్రిల్ నాలుగో తేదీన తిరుపతి పార్లమెంటు పరిధిలో సీఎం వైఎస్ జగన్ పాల్గొనున్న నాయుడుపేట అన్నమేడు రోడ్డు సమీపంలో 20 ఎకరాల సువిశాల స్థలంలో జరిగే సభకు తిరుపతి పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల నుంచి భారీ గా ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ జీ ఢిల్లీ బాబు, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం అధ్యక్షుడి నెమళ్ల పుడి సురేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చేతి రాశి బాలయ్య, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి రామ తులసి, నాయకులు ఎల్ కోటేశ్వరరావు, చిట్టేటి హరికృష్ణ, సదా రెడ్డి, కోనా మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి ట్యాంక్ ఏర్పాటు చేసిన ఎ జి దండపాణి

**విశాలాంధ్ర - గుడిపాల:**గుడిపాల మండలం లోని వేప్పాల మాను చెను గ్రామములో ఈ రోజు త్రాగు నీటి ఎత్తదడిని దృష్టిలో ఉంచుకొని గ్రామ పరిదిలో త్రాగు నీటి ట్యాంక్ ను ఏర్పాటు చేసిన ఎ జి దండపాణి, తమ సొంత నిధులతో ఏర్పాటు చేసారు చేసారు అటు ప్రజలకు మరియు మూగజీవులుకు ఏర్పాటు చేసి తమ సహృదయాన్ని చాటు కొన్నారు.

# ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి

## జిల్లా ఎన్నికల అధికారి

**విశాలాంధ్ర -చిత్తూరు:** సార్వత్రిక ఎన్నికలు - 2024లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన సమయంలో ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నా యంగా ఫోటో గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చన్నారు. ఎలక్షన్ కమీషన్ 1993 ఆగస్టు 28వతేదీన ఎలక్టర్ల ఫోటో ఐడెంటిటీ కార్డ్ ని ఎలక్టర్లందరికీ జారీ చేయాలని నిర్దేశిస్తూ ఆదేశాలు ఇవ్వబడినది. ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల ప్రకారం దేశంలోని దాదాపు నూరు శాతం ఓటర్లకు ఎలక్టర్ల ఫోటో గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జారీ చేయబడిన ఓటర్లు తమ ఓటు వేసే ముందు తమ గుర్తింపు కోసం ఏపీఐసీ పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు వేయాలన్నార ఈపీఐసీ లభ్యంగా లేని ఓటర్లు ఈ క్రింది ప్రత్యామ్నాయ ఆధార్ పాన్ కార్డ్ డ్రైవింగ్ లైసెన్స్ బ్యాంక్ పాస్ బుక్ తదితర ప్రభుత్వపరంగా అందుకున్న 12 రకాల ఫోటో గుర్తింపు పత్రాలలో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. 12 రకాల గుర్తింపు కార్డులను ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమీషన్ కల్పించిన ఈ అవకాశాన్ని ఓటర్లంతా అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలన్నారు

# మన్నేమాలకు చేరుకున్న డిఎంహెచ్ఓ

**విశాలాంధ్ర-చిట్టమూరు:** మండల పరిధిలోని ఈశ్వరవాక పంచాయతీ పరిధిలో గల మన్నేమాల గ్రామస్తులు గత కొద్ది రోజులుగా విష జ్వరాలతో బాధపడుతుండడంతో ఆదివారం విశాలాంధ్ర పత్రికలో ప్రచురించిన మన్నేమాలలో మరణ మృదంగం,విష జ్వరాలతో మంచం పట్టిన మన్నేమాల గ్రామస్తులు అన్న కథనానికి స్పందించిన జిల్లా వైద్యాధికారి శ్రీహరి మండల తాసిల్దార్ శ్రీనివాస్ శర్మ,ఎంపీడీవో నాగరాజు వారి సిబ్బందితో కలిసి మన్నేమాల గ్రామానికి చేరుకుని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి శ్రీహరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మీ చుట్టుపక్కల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని మురుగునీరు ఇంటి ముందు నిల్వ ఉంచరాదని ఇళ్ల వద్ద ఉన్నటువంటి నీటి ట్యాంకులను,నీళ్ల తొట్టిలను శుభ్రంగా ఉంచుకొని దోమల చేరకుండా నివారించుకోవాలని గ్రామంలోని నీటి గుంటలు, మురుగు కాలవలలో క్లోరినేషన్ చేయించారు. మన్నేమాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి ఇంటి ఇంటికి వెళ్లి జ్వరాలు సోకిన వారిని వైద్య శిబిరానికి తీసుకొని వెళ్లి పరీక్షల నిర్వహించారు.జ్వరాలు వచ్చిన వెంటనే జ్వరం తగ్గాలన్న ఉద్దేశంతో ఆర్ఎంపీ డాక్టర్ల దగ్గర చికిత్స చేయించుకోవడం వలన వాళ్ళు ఇచ్చే మందుల వేసే ఇంజక్షన్ వలన రక్త కణాలు తగ్గిపోవడం జరుగుతుందని ఎవరు కూడా తొందరపడి ఆర్ఎంపీ డాక్టర్ల దగ్గరకు వెళ్లి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని మీకు అందుబాటులోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్లు నెంబర్లు తీసుకొని వారికి మీ సమస్యలు తెలియపరిస్తే వెంటనే వారి మీ గ్రామాలకు వచ్చి మీ వ్యాధికి తగిన మందులు అందజేస్తారని ఈరోజు మన్నేమాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ఈ గ్రామంలో వ్యాధులు తగ్గుముఖం పట్టే వరకు కొనసాగిం చడం జరుగుతుందని గ్రామస్తులు ఎవరు భయాందోళనకు గురి కావలసిన అవసరం లేదని ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద పరిశుభ్రతను పాటిస్తే వ్యాధులు వాటి అంతటి అవే తగ్గుముఖం పడతాయని డిఎంహెచ్వో శ్రీహరి తెలిపారు.అనంతరం మన్నేమాల గ్రామానికి దళిత వాళ్లకు మధ్యలో ఉన్న కోనేరు లోని నీటిని పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించారు.ఆయన వెంట డిఎమ్ఓ రూప్ కుమార్, ఈశ్వర్ వాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిహారిక,ఆర్బి మధులత,వీఆర్వో వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు ఉన్నారు.

## ప్రజల కోసం కూటమి ఏర్పాటు : మాజీ ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - గూడూరు :** వైసీపీ పై ఉన్న వ్యతిరేకతతో ప్రజల కోసం కూటమి ఏర్పాటు చేశామని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం గూడూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వం వైసీపీ అన్నారు. వైసీపీ నాయకులు కూటమికి ఇంకా పొత్తులు కుదర్లేదని చెప్పడం దుర్మార్గం, సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఈ మూడు పార్టీల కలయికతో వైసీపీకి వెన్నులో వణుకు పుడుతోందన్నారు. చిన్నాన్నను చంపింది ఎవరో ప్రజలకు బాగా తెలుసన్నారు. అధికారంలోకి వస్తే కూటమి విజన్ తో రాష్ట్ర అభివృద్ధి చేస్తామన్నారు. యువతకి మెగా డిఎస్సీ పేరుతో మోసం చేసింది జగన్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. వాలంటీర్లను నిలిపివేయడం టీడీపీ పనేనని ప్రచారం చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక 4000 పింఛన్ ఇస్తామన్నారు. ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించి ప్రచారంలో బాణాసంచా కాలుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందేది వైసీపీయేనన్నారు. ఆర్ఓ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని సర్వేలు ఎవరు గెలుస్తారో చెపుతున్న కూడా వైసీపీ నాయకులకు ఇంకా గర్వం తగ్గలేదు, రౌడీఇజం తగ్గలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి, నియోజకవర్గ బీజేపీ అధ్యక్షులు పురుషోత్తమ రెడ్డి, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, బీజేపీ, జేఎస్పీ పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, ఇంద్రవర్ధన్ నాయకులు పాల్గొన్నారు.

## కోడ్ ఎఫెక్ట్..
## పెరుగుతున్న శ్రీవారి ఆదాయం
## శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టికెట్లకు పెరిగిన డిమాండ్

**విశాలాంధ్ర - తిరుపతి :** రానున్న సార్వత్రిక ఎన్నికలు పరోక్షంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. టిటిడి ఎన్నికల కోడ్ నిబంధనలు అమలు చేస్తుండడంతో ఇటీవల స్వామి వారి ఖజానాకు రాబడి పెరిగింది. ఎన్నికల కోడ్ నిబంధనల కారణంగా టీటీడీ ఈనెల 16వ తేది నుంచి సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసింది. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ పరిధిలోని వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనం లేఖలు స్వీకరిస్తున్నారు. సిఫార్సులేఖలను పూర్తిగా రద్దు చేశారు. దీంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు టీటీడీ ఆఫ్ లైన్లో ఇచ్చే శ్రీవాణి దర్శన టికెట్ల కోటాని పెంచడం జరిగింది. భక్తులు ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో రూ.10500/- వెచ్చించి ఇబ్బడి ముబ్బడిగా శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శన టికెట్లను కొనుగోలు చేస్తున్నారు. ఏకంగా 15 రోజుల వ్యవధిలో 22,752 శ్రీవాణి దర్శన టికెట్లను భక్తులు కొనుగోలు చేశారు. శ్రీవాణి దర్శన టిక్కెట్ల విక్రయాల ద్వారా టీటీడీకి రూ.22.75 కోట్ల రూపాయల ఆదాయం సమకూరినట్లు టిటిడి వర్గాల ద్వారా తెలిసింది. ఈ క్రమంలో సార్వత్రిక ఎన్నికల కోడ్ జూన్ 6వ తేదీకి ముగియనుంది. కోడు ముగిసే సమయానికి టీటీడీకి శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శన టికెట్ల విక్రయాల ద్వారా 60 రోజులకు పైగా ఉన్న సమయానికి ఏకంగా మరో రూ.100 కోట్ల మేరకు టీటీడీకి రాబడి రానున్నట్లు టిటిడి వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ సార్వత్రిక ఎన్నికల కోడ్ తిరుమల శ్రీవారికి కాసుల వర్షం కురిపిస్తోంది అనడంలో సందేహం లేదు.

## పీవీఆర్ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మంతనాలు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి ఆదివారం పీవీఆర్ కుటుంబ సభ్యులతో సమావేశం అ య్యారు. ఈ ఎన్నికల్లో పట్టణం లో అధిక ప్రజాదరణ ఉన్న పీవీఆర్ కుటుంబ సహకారం తనకు అవసరం అన్నారు. ఈ ఎన్నికల్లో తన విజయానికి సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా పీవీఆర్ కుటుంబ సభ్యులు జనార్ధన్ రావు జె. మాట్లాడుతూ బియ్యపు మధుసూదన్ రెడ్డికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ కుటుంబ సభ్యులు పరమేశ్వర్ రావ్.వి పవార్, రాజారాం వి.పవార్, సిద్దు జె. పవార్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ శెట్టిపల్లి సురేష్, నరసింహులు, జీవీ రమణ మూర్తి, పఠాన్ ఫరీద్, రత్నం రెడ్డి, లోకేష్ యాదవ్, కొల్లూరి హరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కోలా ఆనంద్ కు చంద్రబాబు భరోసా

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్కు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. శ్రీకాళహస్తిలో ప్రజాగళం సభకు హాజరైన చంద్ర బాబు శనివారం రాత్రి స్థానికంగా టీడీపీ కార్యాలయంలో బస చేశారు. ఆదివారం ఉదయం 10.30గంటల ప్రాంతంలో ఆయన హెలికాప్టర్ లో నెల్లూరు జిల్లా కావలికి బయలు దేరారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఎంజీఎం ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చంద్రబాబుతో పాటు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, కోలా ఆనంద్ వెళ్లారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ ను చంద్రబాబునాయుడు దగ్గరకు తీసుకుని చాలా ఆప్యాయంగా పలకరించారు. త్వరలోనే మంచి అవకాశాలు మెండుగా ఉన్నాయని కోలా ఆనంద్కు భరోసా ఇచ్చారు. బీజేపీ, టీడీపీ, జనసేనలు కలిసి దృఢసంకల్పంతో అభ్యర్థులు ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా అధికార ప్రతి నిధి అమ్మపాలెం రమణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, కుప్పు ప్రసాద్, ప్రధా న కార్యదర్శి కోనేటి అయ్యప్ప, మద్దు వాసు యాదవ్, దామినేడు మునిరెడ్డి, పగడాల ప్రతాప్, ఓబీసీమోర్చా పట్టణ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, వేదం కృష్ణయ్య, లింగాబత్తిన గోపాల్, తానికొండ్ల భరత్ నాయుడు, సజ్జా హరీష్, పుచ్చకాయల రమేష్ యాదవ్, పెద్దపాలెం రవి అచ్చారి, పెద్దదాసరి శివారెడ్డి, సాయి, నాని, రవి రాయల్, సింగమాల కుమార్ పాల్గొన్నారు.

## చంద్రబాబును కలసిన వినుత కోటా దంపతులు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును ఆదివారం జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా, ఆమె భర్త చంద్రబాబు కలిశారు. ప్రజాగళం సభకు హాజరైన చంద్రబాబు నాయుడు శ్రీకాళహస్తిలో బస చేశారు. ఈ సందర్భంగా వినుత కోటా దంపతులు ఆయన్ను కలిశారు. శ్రీకాళహస్తిలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి మద్దతు తెలిపి గెలిపించాలని వినుత కోటా దంపతులకు చంద్రబాబు నాయుడు సూచించారు. ఇందుకు వారు అంగీకరించారు.

## నవోదయ పరీక్షల్లో గంధం జాను ప్రతిభ

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** తొట్టంబేడు మండలం లింగమనాయుడుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న గంధం సురేష్, భూలక్ష్మి దంపతుల కుమార్తె గంధం జాను జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వేల మంది పోటీపడ్డ పరీక్షల్లో తమ విద్యార్థి విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. నవోదయ సీటు సాధించిన జానుని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.